జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 123 | హైదరాబాద్, జులై 17 సోమవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

# ఓవైపు ఎన్డీయే భేటీ.. ఇంకోవైపు బీజేపీయేతర విపక్షాల సమావేశం..

## కీలక పరిణామాల దిశగా జాతీయ రాజకీయాలు



ఢిల్లీ: పార్లమెంటు ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న వేళ దేశంలో ప్రధాన రాజకీయ పార్టీలు మరీ ముఖ్యంగా జాతీయ పార్టీలు తమ తమ పొలిటికల్ అలయెన్సెస్‌ని బలోపేతం చేసుకునే పనిలో పడ్డాయి. బీజేపీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ లైక్ మైండెడ్ పార్టీలను కలుపుకునే పనిని చాలా కాలం క్రితమే ప్రారంభించింది. అయితే, కేంద్రంలో తిరుగులేని మెజారిటీతో ప్రభుత్వాలను రెండు విడతలుగా నడిపిన భారతీయ జనతా పార్టీ తాజాగా అలయెన్స్ బలోపేతంపై దృష్టి సారించింది. గత తొమ్మిదేళ్ళుగా మిత్రపక్షాలను పెద్దగా పట్టించుకోవడం లేదన్న విమర్శలను ఎదుర్కొంది బీజేపీ. అదేసమయంలో చిరకాలంగా తమతో కొనసాగిన మిత్ర పక్షాలను దూరం చేసుకుంది. మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు వ్యవసాయ చట్టాలను వ్యతిరేకిస్తూ శిరోమణి అకాలీదళ్ మూడేళ్ళక్రితమే బీజేపీ సారథ్యంలోని ఎన్డీయేకూ గుడ్ బై చెప్పింది. మహారాష్ట్ర రాజకీయాలలో ఎవరిది పైచేయి అన్న అంశంపై శివసేన బీజేపీతో తెగదెంపులు చేసుకుని, చిరకాల ప్రత్యర్థి కాంగ్రెస్ చంకనెక్కింది. చంద్రబాబు తెలుగుదేశం పార్టీ, నితీశ్ కుమార్ జేడీయూ, పాశ్వాన్ లోక్ జనశక్తి పార్టీ ఇలా ఎన్డీయేకు దగ్గరై దూరం జరిగిన పార్టీలు చాలానే వున్నాయి. వాటిలో కొన్ని పార్టీలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం ఎన్డీయేని వీడితే.. మరికొన్ని బీజేపీ పట్టించుకోవడం లేదంటూ కూటమిని వీడాయి.మరోవైపు 2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లో దారుణ ఫలితాల తర్వాత 2024 ఎన్నికల్లో చావో రేవో తేల్చుకునేందుకు కాంగ్రెస్ పార్టీ సన్నద్ధమవుతోంది. బీజేపీని వ్యతిరేకించే పార్టీలన్నింటినీ ఒక్కతాటిపైకి తేవడానికి యధాశక్తి ప్రయత్నిస్తోంది. అవసరమైతే ఓ మెట్టు దిగుతోంది. ఆమ్ ఆద్మీ పార్టీ విషయంలో పట్టువిడుపులు ప్రదర్శించిన కాంగ్రెస్ నేతల ధోరణి దీనినే చాటుతోంది. పాట్నాలో జరిగిన సమావేశంలో ఢిల్లీ ఆర్డినెన్సుకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇవ్వకపోవడంతో కినుక వహించి, విపక్షాల మలి భేటీ బెంగళూరు సమావేశానికి గైర్హాజరయ్యే సంకేతాలు కేజ్రీవాల్ పార్టీ వైపు నుంచి రావడంతో కాంగ్రెస్ అధిష్టానం ఓ మెట్టు దిగి వచ్చి మరీ సయోధ్య చేసుకుంది. బెంగళూరు భేటీకి హాజరయ్యే బీజేపీయేతర పార్టీల సంఖ్య తగ్గకుండా జాగ్రత్తపడింది. జులై 17, 18 తేదీలలో బెంగళూరులో కాంగ్రెస్ పార్టీ సారథ్యంలో బీజేపీయేతర విపక్షాలు సమావేశం కాబోతున్నాయి. అయితే తొలి రోజు భేటీకి, విందుకు బెంగాల్ దీదీ మమతా బెనర్జీ రాకపోవడం వెనుక మంతలబేంటన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అనారోగ్యం కారణంగా తొలి రోజు భేటీకి రావడం లేదని దీదీ చెప్పుకోవచ్చు గాక.. రెండో రోజు బేటీకి వచ్చే ఓపిక వున్నప్పుడు తొలి రోజు ఎందుకు గైర్హాజరవుతున్నారన్నది ఆసక్తి రేపుతోంది. మొత్తమ్మీద బెంగళూరు భేటీ తర్వాత విపక్షాల కూటమికి ఓ షేపు ఏర్పడే అవకాశం కనిపిస్తోంది. బీజేపీ జాతీయతా వాదాన్ని ధీటుగా ఎదుర్కొనేందుకు తమ కూటమి పేరులో 'జాతీయ' అనే పదం వుండేలా చూసుకుంటున్నాయి బీజేపీయేతర విపక్ష పార్టీలు. భారతీయ జనతా పార్టీ ఎన్డీయే అవసరాన్ని కాస్త లేటుగానే గుర్తించింది. (మిగతా 2లో..)

# రాజ్యాధికారం సాధిస్తేనే..
## బహుజనుడి భవితవ్యం బాగుపడేది

- ఇంకెన్నాళ్లు ఈ పోరాటాలు, ఇకనైనా అసెంబ్లీ లో అడుగు పెడదాం...
- పార్స్ ఆధ్వర్యంలో రానున్న ఎన్నికల్లో బహుజనులకు సీట్ల కేటాయింపు...
- యాచించడం మానేసి శాసించే స్థితికి ఎదుగుదాం...
- ఎస్ సి ఉప కులాల హక్కుల సమితి సెమినార్ లో బహుజనులకు పిలుపునిచ్చిన పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు...




హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): ఇంకెన్నాళ్లు ఈ పోరాటాలు, ఇకనైనా అసెంబ్లీ లో అడుగు పెడదాం,రాజ్యాధికారం సాధిస్తేనే బహుజనుడి భవితవ్యం బాగుపడుతుంది అని స్నేహ సంస్థల చైర్మన్, పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు అన్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఎస్ సి 57 ఉప కులాల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో దళిత ఉప కులాలు, సామాజిక, రాజకీయ చైతన్యం అన్న అంశం బహుజనుడి విజయం ఆరంభమైనట్లు అని పై ఉప కులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు బైరి వెంకటేశం వోచి అధ్యక్షతన జరిగిన సెమినార్ లో ప్రముఖ సామాజిక వేత్త, అంబేద్కరిస్టు జె బి రాజు తో కలిసి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో మొదట అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ 1981 నుండి తాను సేవా (మిగతా 3లో..)

# భాగ్యలక్ష్మి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి తలసాని శ్రీనివాస్




హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): హైదరాబాద్ పాతబస్తీలోని లాల్‌దర్వాజ సింహవాహిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర కన్నుల పండుగగా జరుగుతున్నది. తెల్లవారుజాము నుంచి అమ్మవారికి బోనం సమర్పించేందుకు భక్తులు తరలివస్తున్నారు. మహంకాళిని దర్శించుకోవడానికి పెద్దసంఖ్యలో లైన్లలో వేచిఉన్నారు. కాగా, చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారికి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు సమర్పించారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

# గాంధీ భవన్‌లో ఉన్న గాడ్సే రేవంత్‌రెడ్డి: కేటీఆర్



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ధ్వజమెత్తారు. ఎమ్మెల్సీ రమణ తండ్రి సంస్మరణ సభకు కేటీఆర్ హాజరయ్యారు. అనంతరం జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ నివాసంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. కరెంటు విషయంలో కాంగ్రెస్ చేస్తున్న విష ప్రచారంపై కేటీఆర్ మండిపడ్డారు. ఐదు దశాబ్దాలు రైతులకు సాగునీరు, ఎరువులు ఇవ్వకుండా, ప్రాజెక్టులు నిర్మించకుండా తెలంగాణను కాంగ్రెస్ అధోగతి పట్టించిందని, ప్రస్తుతం కేసీఆర్ పాలనలో ఇప్పుడిప్పుడే కుదుటపడుతున్న సమయంలో కరెంటు విషయంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నిస్సిగ్గుగా, నిర్లజ్జగా వ్యవహరిస్తున్నడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరెంట్ సరఫరా విషయంలో రేవంత్ చేస్తున్న వ్యాఖ్యలపై.. సీనియర్లు స్పందించకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి తన వాఖ్యలను వెనక్కి తీసుకుని రైతులకు భేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ కేటీఆర్ చేశారు.

ప్రజలు తీర్పు చెబుతరు..

తెలంగాణ రాష్ట్రంలో రైతులకు అందిస్తున్న వసతులను చూసి మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు నుంచి పెద్ద ఎత్తున రైతులు కేసీఆర్‌కు మద్దతు తెలుపున్నది కనిపించడం లేదా? అంటూ ప్రశ్నించారు. వ్యవసాయం, ఉచిత కరెంట్‌పై అవగాహన లేమితో రేవంత్ రెడ్డి పిచ్చి మాటలు మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. వ్యవసాయానికి కరెంటు సరఫరా అంశంపై 2004 నుంచి 2014 వరకు ఉన్న కరెంటు సరఫరా తీరు.. 2014 తర్వాత ఉన్న తీరుపై రైతులనే అడుగుతామని.. కాంగ్రెస్ కరెంట్ కావాలా..? సీఎం కేసీఆర్ ఇచ్చే కరెంట్ కావాలా..? అనే అంశంపై చర్చలకు రావాలని.. ప్రజలే తమ తీర్పును చెబుతారన్నారు. విభజన చట్టంలోని అంశాలను అమలు చేయకుండా రాష్ట్రానికి రావాల్సిన నిధులపై రేవంత్ రెడ్డి ప్రధాని మోదీ నీ ఏనాడు పల్లెత్తు మాట కూడా అన్న పాపాన పోలేదన్నారు.

రేవంత్ ఆర్ఎస్ఎస్ ఏజెంట్..

రేవంత్ రెడ్డి ఆర్ఎస్ఎస్సేనని, అందులో పని వ్యక్తి అవ్వడంతోనే మోదీ ఒక్క మాట అనడం లేదని ఆరోపించారు. ముమ్మాటికీ రేవంత్ రెడ్డి ఆర్ఎస్ఎస్ ఏజెంట్ అన్నారు. గాంధీ భవన్‌లో ఉన్న గాడ్సే రేవంత్ అంటూ ధ్వజమెత్తారు. ఇప్పుడున్నది వైఎస్సార్ కాంగ్రెస్ కాదు.. చంద్రబాబు కాంగ్రెస్ అంటూ విమర్శించారు. రాజశేఖర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీని జగన్ ఆంధ్రాకి తీసుకెళ్లారని, చంద్రబాబు కనుసన్నల్లో తెలంగాణ కాంగ్రెస్ నడుస్తుందన్నారు. ఎమ్మెల్యేలను కొనడంలో రేవంత్‌రెడ్డి సిద్ధహస్తుడు విమర్శించారు.

కాంగ్రెస్ జాతీయ నేత రాహుల్ గాంధీకి ఎడ్లు తెల్వదు.. వడ్లు తెల్వదన్నారు. ఆయనకు తెలిసింది.. క్లబ్బులు, పబ్బులేనన్నారు. రూ. 80వేలకోట్ల కాళేశ్వరం ప్రాజెక్టులో రూ. లక్ష కోట్ల స్కాం ఎలా సాధ్యమని నిలదీశారు. కాంగ్రెస్ రైతు విధానాలకు వ్యతిరేకంగా తీర్మానాలు చేస్తామని కేటీఆర్ ప్రకటించారు. సోమవారం నుంచి రైతువేదికల్లో తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. పది రోజుల పాటు కొనసాగుతాయన్నారు. మూడు గంటలు నశించాలి.. మూడు పంటలు వర్ధిల్లాలి అన్నారు. హిమాన్షు మాట్లాడిన మాటల్లో తప్పులేదని, ప్రతి పాఠశాలనీ కేసీఆర్ ప్రభుత్వమే బాగు చేస్తుందని స్పష్టం చేశారు.



# టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ సభ్యులుగా పామెన భీమ్ భారత్





షాబాద్, ప్రజాపాలన ప్రతినిధి:టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ సభ్యులుగా పామేన భీమ్ భారత్ ని నూతనంగా ఎన్నుకోబడిన సందర్భంగా షాబాద్ మండల్ నగర్ గూడా గ్రామం పీఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పామేనా భీమ్ భారత్ ని పూలమాలలు శాలువులతో సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా పామేన భీమ్ భారత్ మాట్లాడుతూ 50 మంది సభ్యులతో నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది ఈ కమిటీలో నాకు స్థానం కల్పించిన మల్లికార్జున కంట్రీకర్ రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి మధు యాష్కి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు వీరు నాపైన నమకంతో ఇంత పెద్ద బాధ్యత అప్పజెప్పినందుకు నా శాయశక్తుల కృషి చేసి పార్టీ బలోపేతం చేయడానికి నా వెంబడి ఉండి నడుపుతున్నటువంటి నాయకులకు నా గుండెల్లో ఉన్న అన్నదమ్ము లాంటి కార్యకర్తలకు నేనెప్పుడూ అందుబాటులో ఉండి పని చేస్తానని అన్నారు ఈ సన్మాన కార్యక్రమనీకి పిలవగానే వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులకి కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ కార్యకర్తలకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో చేవెళ్ల సమన్వయ కమిటీ చైర్మన్ చింపుల సత్యనారాయణ రెడ్డి టీపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు జనార్దన్ రెడ్డి టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షాబాద్ దర్శన్ టిపిసిసి అధికార ప్రతినిధి గౌరీ సతీష్ టిపిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ టి పి సి సి కార్యదర్శి సురేందర్ రెడ్డి ముడిమాల పిఏసిఎస్ వైస్ చైర్మన్ ప్రతాపరెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రాములు ప్రధాన కార్యదర్శి పామన భార్గవ రామ్ ఏ బ్లాక్ మాజీ అధ్యక్షులు పడాల ప్రభాకనవపేట్ మండల అధ్యక్షులు వెంకటయ్య మొయినాబాద్ మండల అధ్యక్షులు మానయ్యషాబాద్ ఎంపీటీసీ అశోక్ మిథెంగూడా ఎంపిటిసి కుమ్మరి చెన్నయ్యమాజీ సర్పంచ్ చెన్నయ్య ,బుచ్చయ్య ,ముక్కు రవి ,సత్తయ్య,సీనియర్ నాయకులు రషీద్ పటేల్ ,పామేన నరసింహులు ,రామచంద్రయ్య ,వెంకటయ్య జాకీర్ ,అక్తర్ పాషా , ర్రాష్ట్ర యువజన సంయుక్త కార్యదర్శి ప్రసాద్ చేవెళ్ల అసెంబ్లీ యువజన అధ్యక్షులు గుడుపల్లి పెంటారెడ్డి షాబాద్ యువజన అధ్యక్షులు బాలకృష్ణారెడ్డి మన్మరి బేగరి అంజయ్య వివిధ గ్రామాల సర్పంచులు మాజీ సర్పంచులు సీనియర్ నాయకులు యువజన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలిపిన ధర్మపురి బీఎస్పీ ఇంచార్జ్ నక్క విజయ్ కుమార్..



గొల్లపల్లి జులై 16:ప్రజాపాలన ప్రతినిధి: మండల కేంద్రములో గ్రామ పంచాయతీ కార్మిక సిబ్బంది చేపడుతున్న నిరసన కార్యక్రమానికి మద్దతుగా పాల్గొన్న బీఎస్పీ ధర్మపురి నియోజకవర్గం ఇన్చార్జి నక్క విజయ్ కుమార్ వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నక్క విజయ్ గారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు.కరోనా సమయంలో తమ ప్రాణాలకు తెగించి పనిచేసిన గ్రామ పంచాయతీ సిబ్బంది సమస్యలను విస్మరించడం ప్రభుత్వానికి తగదన్నారు.గ్రామ పంచాయతీ సిబ్బందిని తక్షణమే పర్మినెంట్ చేయాలని,కనీస వేతనం చెల్లించాలని,ఉద్యోగ,ఆరోగ్య భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. లేని యెడల బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## భిక్షాటన చేస్తూ నిరసన తెలిపిన మల్టీపర్పస్ వర్కర్స్



దస్తురాబాద్, జూలై 16 ప్రజాపాలన ప్రతినిధి:నిర్మల్ జిల్లా దస్తురాబాద్ మండల కేంద్రము లో మల్టీపర్పస్ వర్కర్లు ఆదివారం రోజున బిక్షాటన చేస్తూ సమ్మె లో భాగంగా నిరసన తెలియజేశారు సమ్మె మొదలు పెట్టి నేటికీ 10 రోజులు గడుస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ సిబ్బంది సమస్యల పరిష్కారం కు తోడ్పడటం లేదు అని వాపోయారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గోన్నారు

## బీ ఆర్ యస్ పార్టీ కార్యలయం లో వైస్ యంపీపీ జన్మదిన వేడుకలు



దస్తురాబాద్, జూలై 16 ప్రజాపాలన ప్రతినిధి:దస్తురాబాద్ మండలం లో ఈరోజు వైస్ ఎంపీపీ భూక్యా రాజు నాయక్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నాడు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత టిఆర్ఎస్ పార్టీ అందరిని ఒక కుటుంబంలో చేసిందని ఈ కుటుంబంలో తాను కూడా సభ్యుడు అయినందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ముడికే ఐలయ్య యాదవ్, ఎంపీపీ సింగారి కిషన్, జెడ్పిటిసి సంతపురి శారద శ్రీనివాస్, మరియు సర్పంచులు మండల నాయకులు పాల్గొన్నారు

## వర్షానికి కొట్టుకుపోయిన గొండు గూడెంకు వెళ్ళే దారి

**దస్తురాబాద్ చెరువులోకి వచ్చి చేరిన వర్షపు నీరు గొండు గూడెంకు వెళ్ళే దారి లేక నిలిచిన రాకపోకలు**

దస్తురాబాద్, జూలై 16 ప్రజాపాలన ప్రతినిధి: వర్షాలు లేక రైతులు దిగులు చెందుతున్నారు. వర్షాలు పడుతాయే లేదో అని ఆశలు వదులుకుంటున్నారు. మండలంలోని రెండు రోజుల నుండి వర్షం కురువడంతో రైతుల ఆశలు చిగురించాయి. వర్షం కురవడంతో వాగులు వంకలు పొంగి పోరుతున్నాయి. చెరువుల్లోకి, పంట పోలాలో వర్షపు నీరు వచ్చి చేరుతుంది. కాగా, కురిసిన వర్షానికి మండలంలోని ఆకొండపేట గ్రామ పంచాయతీ పరిధిలోని గొండు గూడెం గ్రామానికి వెళ్ళె దారి కొట్టుకుపోయింది. గత ఏడాది వర్షాలు పడి రోడ్డు కొట్టుకోని పోవడంతో ఎస్ఐ ప్రభాకర్ రెడ్డి వాగుపై పైపులు వేసి మొరం పోసి రోడ్డు బాగు చేపించారు. ప్రస్తుతం వర్షానికి మళ్ళీ ఆ రోడ్డు కొట్టుకోని పోడవంతో రాకపోకలు నిలిచిపోయ్యాయి. వాగుపై బ్రిడ్జిని నిర్మించి బీటీ రోడ్డు వేయాలని ఆదివాసీలు ప్రజాప్రతినిధులను, అధికారులను కోరుతున్నారు.

## గ్రామీణ వ్యవసాయ అభివృద్ధి సంఘం (ఆర్ఎడిఎస్) ఆధ్వర్యంలో రైతులకు 50 శాతం సబ్సిడీపై డబుల్ బ్యాటరీ స్ప్రేయర్స్ పంపిణీ



అశ్వారావుపేట ప్రజాపాలన ప్రతి నిధి : రైతాంగానికి విత్తనాల దగ్గర నుండి వ్యవసాయ పనిముట్ల వరకు అన్నింటినీ 50 శాతం సబ్సిడీపై అందిస్తూ రైతు శ్రేయస్సును కోరుకోవడమే గ్రామీణ వ్యవసాయ అభివృద్ధి సంఘం ఆర్ఎడిఎస్ లక్ష్యమని జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్ రామకృష్ణ రాజు (జయరాంప్రసాద్) తెలిపారు. స్థానిక రైతు వేదికలో దరఖాస్తు చేసుకున్న రైతాంగానికి 50 శాతం సబ్సిడీపై డబుల్ బ్యాటరీ స్ప్రేయర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని కావడి గుండ్ల, కన్నాయిగూడెం, మల్లాయగూడెం, బచ్చువారిగూడెం, తిరుమల కుంట కు చెందిన 23 మంది రైతులకు డబుల్ బ్యాటరీ స్ప్రేయర్లు పంపిణీ చేశామని, త్వరలోనే తైవాన్ స్ప్రేయర్లు కూడా పంపిణీ చేస్తామని అవసరం ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. త్వరలోనే రైతాంగానికి అవసరమన్న అన్ని సౌకర్యాలను సబ్సిడీపై సమకూర్చేందుకు సన్నాహాలు చేస్తున్నామని, అశ్వారావుపేట మండల రైతాంగం కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో పనిచేస్తున్న కిసాన్ పరివార్ ఫౌండేషన్ హైదరాబాద్ వారి నేతృత్వంలో కొత్తగూడెం రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్, గ్రామీణ వ్యవసాయ అభివృద్ధి సంఘం ఆర్ఏడిఎస్ లో సభ్యులుగా చేరి సభ్యత్వం రసీదు పొందాలని, ఇప్పటికే వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్లు అందజేయడం జరుగుతుందని, భవిష్యత్తులో ఆర్ఎడిఎస్ ఆధ్వర్యంలో పరిశ్రమలు కూడా ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని, వాటి వలన లబ్ధి పొందే అవకాశం ఉందని గ్రామీణ వ్యవసాయ అభివృద్ధి సంఘం ఆర్ఎడిఎస్ సేవలను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తద్వారా రైతాంగం అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. మార్కెటింగ్ డైరెక్టర్ శివప్రసాద్, వెలుగు రిటైర్డ్ ఆఫీసర్ నల్లపు శివకుమార్, మాజీ ఎంపీటీసీ కొల్లు వెంకటరమణ, ఆర్ఎడిఎస్ సీఈవో గుజ్జా సుబ్బారావు, మార్కెటింగ్ మేనేజర్ మడివి నాగరాజు, అశ్వారావుపేట క్లస్టర్ మేనేజర్స్ మడకం నాగేశ్వరరావు, పద్దం శ్రీనివాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకొన్న సెల్ ఫోన్ రికవరీ.. బాధితుడికి అందజేత




సిర్పూర్ టీ జూలై 16ప్రజాపాలన ప్రతినిధి: సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసిన సెల్ ఫోను ను ఆదివారం సిర్పూర్(టీ) ఎస్ఐ దీకోండ రమేశ్ స్థానిక పోలీసుస్టేషన్లో బాధితుడు జర్పుల రాజుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొబైల్ సెల్ ఫోన్ పోగోట్టుకున్న బాధితుల మొబైల్ ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేయాలని జిల్లా ఎస్పీ, డిఎస్పీ ఆదేశాల మేరకు సిర్పూర్(టీ) పోలీసుస్టేషన్ పరిధిలో మొబైల్ ఫోన్ పోగోట్టుకున్న జర్పుల రాజు అనే వ్యక్తి యొక్క ఆధార్ కార్డు, ఐఎంఈఐ నెంబర్లును సీఈఐఆర్ పోర్టల్లో పోందుపరచగా, అట్టి మొబైలు బ్లాక్ చేసి, ఫోనును రికవరీ చేసి, భాధితుడికి అప్పగించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలు ఏవరైన తమ మొబైల్ ఫోనును పోగోట్టుకున్నట్లైతే సీఈఐఆర్ పోర్టల్లో వివరాలను పోందుపర్చాలనీ సూచించారు. ప్రజలందరు సీఈఐఆర్ అప్లికేషనన్ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## రైతు శ్రేయస్సు కోసమే వైఎస్ఆర్ జలకళ

**మాచర్ల ఎమ్మెల్యే కృషితో కారంపూడి మండలనికి సుమారు 70 బోర్లు మంజూరు**



కారంపూడి..జులై16..ప్రజాపాలన... ప్రతినిధి:పేదరైతులకు సాగునిటీ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం వైఎస్ఆర్ జలకళ పథకం ప్రవేశపెట్టిందని ఈ పథకం కింద కారంపూడి మండలానికి సంబంధించి ఇప్పటికే మొదటి విడతగా 70 బోర్లు మంజురు అయ్యాయని ఎంపీపీ మేకల. శారదశ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆదివారం అయన ప్రజాపాలన ప్రతినిధి తో మాట్లాడుతూ సన్న చిన్నకారు రైతులు పొలాలలో బోర్లు వేసుకోవాలంటే వారికీ ఆర్థిక ఇబ్బందులు ఎదురై బోర్లు కూడా వేసుకోలేని పరిస్థితిలో ఉన్న రైతులకు ప్రభుత్వం వైఎస్ఆర్ జలకళ పథకం ప్రవేశపెట్టిందని మాచర్ల ఎమ్మెల్యే పల్నాడు జిల్లా అభివృద్ధి కమిటీ చైర్మన్ పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి చొరవతో ప్రత్యేక కృషితో మండలంలో బోర్లు వేయించే కార్యక్రమం చురుగ్గా సాగుతుందని అయన అన్నారు.సాగునీటి సౌకర్యం లేని ఐదు ఎకరాల లోపు భూమి ఉన్న రైతులకు ప్రభుత్వం వైఎస్ఆర్ జలకళ పథకం కింద ఉచితంగా బోరు వేయించి కరెంటు సౌకర్యం కల్పించటంతో పాటు ఉచితంగా మోటార్ ను కూడా అందిస్తుందని అయన అన్నారు. ఇప్పటికే మండలంలో కారంపూడి 31, శంకరపురం 12, ఒప్పిచర్ల 6, గాదెవారిపల్లి 2, చినగార్లపాడు 2, పెదకొదమగుండ్ల 10, పేటసన్నేగండ్ల 6, కాకానివారిపాలెం 2 చొప్పున మండలంలో సుమారు 70 మొదటివిడతగా మంజూరు అయ్యాయని ఇప్పటికే వీటికి సంబంధించి బోర్లు కూడా దాదాపుగా వేయటం జరిగిందని చిన్న సన్నకారు రైతుల కోసం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అద్భుతమైన పథకాన్ని ప్రవేశపెట్టి రైతుల మేలు కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని అయన అన్నారు. జలకళ పథకం నిరంతర ప్రక్రియ పథకం అని అర్హత ఉన్న రైతులు ఆయా గ్రామసచివాలయలలో పొలం పాస్ బుక్, ఆధార్ కార్డు తీసుకొని వెళ్లి దరఖాస్తు చేసుకోవచ్చని సన్న చిన్నకారు రైతులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇది ఇలా ఉండగా మండలంలోని చింతపల్లి గ్రామంలో జలకళ పథకం ద్వారా నూతనంగా వేస్తున్న బోరుకు ఎంపిపి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. అలాగే కారంపూడిలో కూడా జలకళ ద్వారా అనేక మంది రైతులు పథకాన్ని సద్వినియోగం చేసుకొని బోర్లు వేయించుకున్నారు.

## ఓవైపు ఎన్డీయే భేటీ.. ఇంకోవైపు బీజేపీయేతర విపక్షాల సమావేశం..

(మొదటి పేజీ తరువాయి)

2014, 2019 ఎన్నికల్లో ఎవ్వరి మీదా ఆధారపడనంత సంఖ్యలో ఎంపీలను గెలుచుకున్న పార్టీ కూటమిలోని పార్టీల అభిప్రాయాలతో పని లేకుండానే నిర్ణయాలు తీసుకుంది. ఆర్టికల్ 370 రద్దు విషయంలో ఎవరినీ పట్టించుకోకుండా బీజేపీ విధానాలను దూకుడుతనంలో మోదీ ప్రభుత్వం అమలు చేసేసింది. ఆనాడు ఉభయ సభల్లో జరిగిన చర్చలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడిన తీరు.. ఎంత హుందాగా వుందో అంతే స్థాయిలో అతి విశ్వాసంతో కనిపించింది. ఇది ఎన్డీయేలోని చిన్న పార్టీలకు కాస్త ఇబ్బందిగానే వున్నా సంఖ్యాబలానికి తలవంచారు చాలా మంది. ఇపుడు మరోసారి లోక్‌సభ ఎన్నికలకు సమయం ఆసన్నమవుతోంది. ఉత్తరాది పార్టీగా పేరున్న బీజేపీ.. ఉత్తర భారత రాష్ట్రాలలో ఇప్పటికే పీక్ లెవెల్ సీట్లను గెలుచుకుంది. అక్కడ ఇంకా నెంబర్ పెంచుకునే అవకాశం తక్కువ. ఇంకా చెప్పాలంటే కొన్ని రాష్ట్రాలలో 2019 నాడు గెలుచుకున్న నెంబర్ ఈసారి పొందడం కష్టమే. ఈ క్రమంలో ముందుగా దక్షిణాదిన తమ ఎంపీ సీట్ల సంఖ్యను పెంచుకోవాలని ప్లాన్ చేశారు కమల నాథులు. కానీ కర్నాటక ఎన్నికల్లో షాకింగ్ ఫలితాలు వెలువడడంతో ఎన్డీయే బలోపేతంపై బీజేపీ అధినాయత్వం దృష్టి సారించింది. పాత మిత్రులతో భేటీకి జులై 18వ తేదీని ఖరారు చేశారు బీజేపీ నేతలు. ఈ భేటీకి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్వయంగా హాజరు అవుతారన్న సందేశాన్ని మిత్రులకు పంపారు. ప్రస్తుత మిత్రులతోపాటు గతంలో కూటమి నుంచి వైదొలగిన పార్టీలకు ఆహ్వానం పంపారు. శిరోమణి ఆకాలీదళ్, శివసేన (షిండే వర్గం), లోక్‌జనశక్తి పార్టీలతోపాటు ఈశాన్య రాష్ట్రాలలోని చిన్నా చితకా మిత్ర పార్టీలకు ఆహ్వానం పంపారు. అదేసమయంలో ఇటీవల బీజేపీ దగ్గరైన ఎన్సీపీ (అజిత్ పవార్ వర్గం)కి కూడా ఆహ్వానం పంపారు. బీజేపీకి దగ్గరవ్వాలనుకుంటున్న చంద్రబాబుకు మాత్రం ఆహ్వానం రాకపోవడం విశేషం. ఏపీలో ఇదివరకే మిత్రపక్షంగా వున్న జనసేనకు ఆహ్వానం వెళ్ళింది. జులై 18 తర్వాత ఎన్డీయేపై ఓ క్లారిటీ వచ్చే అవకాశాలున్నాయి. ఆనాటి సమావేశంలో మిత్ర పక్షాలు ఎన్డీయే విస్తరణకు ఏమైనా సూచనలు చేస్తే వాటి ఆధారంగా మరిన్ని పార్టీలకు ఆహ్వానం పంపుతారని తెలుస్తోంది.

## శాకాంబరిగా దేవిగా పుంతలో ముసలమ్మ



నరసాపురం, జూలై 16 (ప్రజాపాలన ప్రతినిధి) : స్థానిక 7 వ వార్డు పాలంకివారి వీధిలో కొలువై ఉండి కొలిచిన భక్తులకు కొంగు బంగారమై విరాజిల్లుతున్న పుంతలో ముసలమ్మ అమ్మవారు భక్తులకు శాకంబరీ దేవిగా దర్శనమిచ్చారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో ఆదివారం పుంతలో ముసలమ్మ అమ్మవారిని పలు రకాల కూరగాయలు, ఆకుకూరలతో శాకాంబరీ మాతగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అమ్మవారికి కుంకుమ అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజ కార్యక్రమాలలో కొవ్వలి ఫౌండేషన్ సభ్యులు గుగ్గిలపు సూర్యనారాయణ, సంకు భాస్కరనాయుడు తదితరులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాకాంబరీ మాతగా దర్శనమిచ్చిన పుంతలో ముసలమ్మ అమ్మవారిని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకుని అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## జాతీయ బీసీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సల్మాన్ షేక్



మంచిర్యాల టౌన్, జూలై 16, ప్రజాపాలన:జాతీయ బీసీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మంచిర్యాల జిల్లాకు చెందిన సల్మాన్ షేక్ ను నియమిస్తున్నట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆదివారం హైదరాబాద్ లో జరిగిన సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా సల్మాన్ మాట్లాడుతూ ఆర్ కృష్ణయ్య కు , తన నియమకానికి సహకరించిన జాతీయ బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు ర్యాగా అరుణ్ కు, తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంజి కీ రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా విద్యారంగ సమస్యల పరిష్కారంకై పోరాడుతానని తెలియజేసారు.

## పీర్జాదిగూడ కార్పొరేషన్లో అంగరంగ వైభోగంగా బోనాల సంబరాలు



మేడిపల్లి, జూలై 16 (ప్రజాపాలన ప్రతినిధి): ఆషాడ మాస బోనాల పండుగను పురస్కరించుకుని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బోనాల పండుగను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. బోనాల పండుగ సందర్భంగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం మేయర్ జక్క వెంకట్ రెడ్డి కార్పొరేషన్లోని డివిజన్లో స్థానిక కార్పొరేటర్లు, నాయకులతో కలిసి అమ్మవారి ఆలయాలను సందర్శించి మొక్కులు సమర్పించి అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బండి రమ్య సతీష్ గౌడ్, మద్ది యుగంధర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, నాయకులు మాడుగుల చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శీలం అశోక రెడ్డి ధశ దిన కర్మకు హాజరు పలువురు ప్రముఖులు



మధిర రూరల్ జూలై 16 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో మర్లపాడు గ్రామంలో శీలం అశోక్ రెడ్డి ఇటీవలే అనారోగ్యంతో అకాల మరణం పొందగా ఈరోజు వారి దశధిన కర్మకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లిడా.కోట రాంబాబులి హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబాన్ని ఓదార్చి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.రాంబాబు వెంట యన్నం కోటేశ్వరరావు , సొసైటీ చైర్మన్ కటికల సీతరామి రెడ్డి పాల్గొన్నారు.

## శంకరపట్నంలో హైడ్రోజియాలజిస్ట్ భూగర్భజల సర్వే



శంకరపట్నం జూలై 16 ప్రజాపాలన రిపోర్టర్:శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామంలోని వేణుగోపాల స్వామి ఆలయం ఆవరణలో ఆదివారం హైదరాబాద్ కు చెందిన ప్రముఖ హైడ్రో జియాలజిస్ట్ డా.కృష్ణ కుమార్ భూగర్భజల సర్వే నిర్వహించారు. వేణుగోపాల స్వామి ఆలయ పున:నిర్మాణంలో భాగంగా బోర్వెల్ ఏర్పాటుకు కేశవపట్నంకి చెందిన అల్లంకి ఆనంద్ ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ గాజుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శంకరపట్నంలో టిఆర్ఎస్ సీనియర్ కార్యకర్త మృతి



శంకరపట్నం జూలై 16 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు సీనియర్ నాయకుడు కత్తెరమల్ల వెంకటి(75) అనారోగ్య కారణంగా ఆదివారం మృతి చెందాడు. టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సమయంలో మండలంలో పార్టీ జండా చేతభూని మండల యువతకు ఆదర్శంగా నిలిచి తెలంగాణ ఉద్యమాన్ని మండలంలో విస్తరింపజేసిన సీనియర్ కార్యకర్తగ పేరొందారు. ఆయన మృతికి టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# ప్రశ్నించినందుకు రక్తం కక్కేలా కొట్టారు

**బిఆర్ఎస్ నాయకుని పై బాధిత రైతు భార్య ఫిర్యాదు**



మంచిర్యాల బ్యూరో, జూలై16, ప్రజాపాలన:వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో విక్రయించిన తన ధాన్యం బస్తాలలో ఎందుకు కోత విధించారని ప్రశ్నించిన రైతు పై బిఆర్ ఎస్ నాయకుడు దాడి చేసి రక్తం కక్కేలా కొట్టారు. దీంతో బాధిత రైతు భార్య దండేపల్లి పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. బిఆర్ ఎస్ చేపట్టిన ఇంటి ఇంటికి పాదయాత్ర కార్యక్రమంలో ఆదివారం ఈ సంఘటన చోటు చేసుకోవడం జిల్లాలో చర్చనీయాంశం అయ్యింది. వివరాల్లోకి వెళితే బాధితుని భార్య , స్థానిక ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం...మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం కాసిపెట గ్రామం లో మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు తనయుడు నడిపెల్లి విజిత్ రావు ఇంటి ఇంటికి పాదయాత్ర కార్యక్రమం చెపట్టారు. ఈ నేపథ్యంలో కాసిపేట గ్రామం లో పాదయాత్ర చేస్తుండగ ఆ గ్రామానికి చెందిన జంగిలి ముత్తయ్య అనే రైతు, తన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ల్లో విక్రయిస్తే ధాన్యం బస్తాలలో ఎందుకు కోత విధించాలని ప్రశ్నించాడు. ధాన్యం బస్తాల లో కోత వలన తనకు అన్యాయం జరిగింది అని బిఆర్ ఎస్ పార్టీ యువనేత విజిల్ రావ్ సమక్షంలో ఆవేదన వ్యక్తంచేశారు, దీంతో విజిత్ రావ్ అనచురుడు పిఎసిఎస్ వరి ధాన్యం కొనుగోలు నిర్వాహకుడు ఆ పార్టీ వార్డు సభ్యుడు కోడి రాజేష్ ఈ రైతు పై దాడి చేసి పిడిగుద్దుల వర్షం కురిపించాడు. విచక్షణ కోల్పోయి రక్తం వచ్చే విధంగా కొట్టి రోడ్డుపై ఎత్తేశాడు. . దీనితో రైతు రక్తం కక్కుతూ అక్కడికక్కడే స్పృహ తప్పి పడిపోవడం జరిగిందని తెలిపారు. అక్కడే ఉన్న నడిపెల్లి విజిత్ రావు కనీసం గొడవ ఆపకపోగా కింద పడిపోయిన రైతును పట్టించుకోక పోగా తన పాదయాత్రను కొనసాగిస్తూ ముందుకు వెళ్లడం జరిగిందని తెలిపారు. ఈ సంఘటనపై బాధితుని భార్య పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## టీపీసీసీ ప్రచార కమిటీ కో చైర్మన్ గా పొంగులేటి శ్రీనివాస రెడ్డి నియామకం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ సంబరాలు



ఎర్రుపాలెం జులై 16 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో ఎర్రుపాలెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తూ టీపీసీసీ ప్రచార కమిటీ కో ఛైర్మన్ గా నియమించటం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆనందం వ్యక్తం చేశారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లిమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,భద్రాచలం ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డిలి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ప్రచార కమిటీ కో చైర్మన్ గా నియమించినందుకు లిటీపీసిసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కి శాసనసభాపక్ష నాయకుడు మల్లు భట్టి విక్రమార్కలి కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు శీలం ప్రతాప్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండారు నర్సింహారావు,శీలం శ్రీనివాసరెడ్డి,ఎర్రుపాలెం సొసైటీ ఉపాధ్యక్షులు కడియం శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ సభ్యులు అంకసాల శ్రీనివాసరావు, యన్నం పిచ్చిరెడ్డి,బనిగండ్లపాడు సొసైటీ అధ్యక్షులు శీలం అక్కిరెడ్డి,బిసి సెల్ అధ్యక్షులు కోటపాటి పాండు రంగారావు,ఎస్టీ సెల్ అధ్యక్షులు బాణవతు శ్రీను,సర్పంచులు యరమల వెంకటరెడ్డి,వెర్రు వెంకటరావు,టౌన్ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్, నాయకులు మల్లెల లక్ష్మణరావు,కంచర్ల వెంకట నర్సయ్య,పసుపులేటి వెంకట నారాయణ,చేరుకుమల్లి జగన్నాథ%శీ%,గుడేటి బాబురావు,నంద్రు జనార్దన్, శేగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, లక్కిరెడ్డి నర్సిరెడ్డి,శీలం వెంకటరామిరెడ్డి,శీలం ఉమామహేశ్వరి,సామునూరి కృష్ణార్జున రాజు,బొర్రా వెంకట నారాయణ,వేమిరెడ్డి రంగారెడ్డి,కొత్తపల్లి ప్రశాంత్,గుండ్ల రత్నబాబు,కురపాటి రమేష్,సూరంశెట్టి రాజేష్,షేక్ జానీ,జానకి శివ,సామల నర్సిరెడ్డి,శ్రీపాలశెట్టి శ్రీను,టౌన్ ఎస్ సి సెల్ దేవరకొండ చిన్న వెంకటేశ్వర్లు, దేవరకొండ అనిల్ కుమార్,ములంగి గాబ్రియేల్,షేక్ ఖజమౌజుద్దీన్, మెట్టు కృష్ణ,వేమ శివ,వై శ్రీను, వేమిరెడ్డి రామిరెడ్డి, తల్లపురెడ్డి రామిరెడ్డి, వేమిరెడ్డి వెంకటరెడ్డి, బొగ్గుల వెంకటేశ్వర్రెడ్డి, రవి,నంద్రు పురుషోత్త%శీ%, శ్రీపాలశెట్టి బాబు,వేములపల్లి వాసు,పత్తిపాటి ప్రఫుల్ కుమార్,కర్నాటి వెంకట రెడ్డి,మునగలూరి మురళి,తక్కెళ్లపాటి వెంకటేశ్వరావు,తల్లపురెడ్డి వెంకట రామిరెడ్డి,సిరాంరెడ్డి యర్రంరెడ్డి,పాతూరి వెంకటరావు,తదితరులు పాల్గొన్నారు.

## దళిత జర్నలిస్ట్ పై అక్రమ కేసులా అంటూ చీవాట్లు పెట్టిన న్యాయస్థానం..



తల్లాడ, జులై 16 (ప్రజా పాలన న్యూస్):ఖమ్మం జిల్లా ఆదివారం తల్లాడ దళిత నియోజకవర్గంలో కొందరు అధికార పార్టీ పాలక నాయక ప్రజా ప్రతినిధులు చేస్తున్న అక్రమాలు దాడులు దౌర్జన్యాలు అన్యాయాలు వెలికి తీసినందుకుగాను కల్లూరు పోలీస్ తనాలొ ఓ సామజిక కార్యకర్త అయిన శ్రీనివాస్ పై మూడు దపాలుగా పలు సెక్షన్స్ లో నాన్ బెయిల్ కేసులు నమోదు చేయడం అధికర దుర్వినియోగం చేయడమే అంటూ తల్లాడ పాత్రికేయుల సమావేశం మండి పడిన దలిత్ సంక్షేమ సంఘం బృందం సభ్యులు.జర్నలిస్టు శ్రీనివాస్ ప్రచురించిన కథనాలు ఇవే.. కల్లూరు స్థానిక పురాతన పాఠాశాలలొ కలప ఇనుము టేకు చెట్లు మటు మాయం.. వీఏమ్ బంజరులొ ఓ అధికారి గ్రామ పంచాయితీ నిధులు చెక్కులు స్వాహా..రెండు పడకల గృహములు గులాబీ అనుకూలవాదులకే.. మునిసిపాలిటీ మురికి నీరు ఎన్ ఎస్ వి కల్వల్లోకి విదుల చేయడం..చెన్నూరు మచ్చ కార్ల సొమ్ములు 4,50,000 వేలు,మరియూ 80,000 వేలు, అనే బాధితుల బాధలు ఆరోపణలు ప్రచురించినందుకు తప్పుడు కేసుల పెట్టీ 13/07/2023 తెల్లవారు జామునే 5,,00 గంటలకు తీవ్ర వాదిని అరెస్టు చేసినట్లుగా బందించడం చట్టవిరుద్ధం అంటున్న దళిత్ సంక్షేమ సంఘం మిత్రులూ.అక్రమ అరెస్టులు చేసి ఇటువంటి తప్పుడు కేసులు పెట్టిన స్థానిక కల్లురు యస్ ఐ పై యాస్ సి /యాస్ టీ/అట్రాసిటీ కేసులు నమొదు చేసి..శాఖా పరమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అంటూ..మంచి తీర్పు ఇచ్చిన సత్తుపల్లి జేర్జికి దన్యా వాదాలు అంటూ యస్ ఐ నీ ప్రశ్నిస్తున్న దళిత బహుజన సంఘాల నాయకులు.ఈ కార్యక్రమంలో దళిత సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తగరం రాంబాబు. తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ కొలికి పోగు ధర్మరాజు. జిల్లా ప్రధాన కార్యదర్శి తుంగ రామకృష్ణ. అధ్యక్షులు విజయ్ .ఎస్టీ సంఘ విద్యార్థి విభాగం పాశం సాయి కుమార్. సోషల్ మీడియా కో ఆర్డి నేటర్ కంటెం కేశవ్ గౌడ్. ఉమ్మడి జిల్లా కో ఆర్డనేటర్ రాము. డి యస్ యస్ సత్తుపల్లి నియోవర్గ అభ్యర్థి నారపోగు దీప్తి. ఎన్జీవో శ్రీనివాస్ తదతరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల ఉత్సవాలు



మేడిపల్లి, జూలై16 (ప్రజాపాలన ప్రతినిధి):ఉప్పల్ నియోజకవర్గంలోని రామంతాపూర్, హబ్సిగూడ, నాచారం డివిజన్లో బోనాల పండుగను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు.నాచారం డివిజన్లోని శ్రీ మహంకాళి దేవాలయంలో బోనాల పండుగ జాతర సందర్భంగా అమ్మవారికి పట్టు వస్త్రాలను మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జన శేఖర్ తో కలిసి సమర్పించారు. రామంతాపూర్ డివిజన్లోని అమ్మవారి ఆలయాలలో ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు గంధం జోత్స్న నాగేశ్వరావు, మందముల పరమేశ్వర్ రెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శేఖర్, దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ ప్రణీత్, కార్యనిర్వహణ అధికారి వెంకన్న , బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, సాయి జన శేఖర్, బన్నల ప్రవీణ్ ముదిరాజ్, మేకల ముత్యం రెడ్డి, అంజి, కాటేపల్లి రవీందర్ రెడ్డి, బాబు యాదవ్, బిజెపి నాయకులు బండారు వెంకట్రావు భక్తులు పాల్గొన్నారు.

## శంకరపట్నంలో నిత్య యోగ తరగతులు



శంకరపట్నం జూలై 16 ప్రజాపాలన రిపోర్టర్:శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిత్య యోగ తరగతులు నిర్వహిస్తున్నారు. యోగా శిక్షణలో భాగంగా ఆదివారం యోగా శిక్షకుడు గోపు శ్రీనివాసరెడ్డి వివిధ యోగాసనాలతో పాటు ధ్యానం మెడిటేషన్ ప్రక్రియను అభ్యాసకులకు నేర్పించాడు. ఈ ధ్యానం వలన ప్రతి మనిషి లోపల జీవశక్తితో పాటు ఆనందం ఆరోగ్యం అనేవి మెండుగా పెంపొందించబడతాయని యోగా గురువు తెలియజేశారు.

## గ్రామపంచాయతీ కార్మికులు ఇంటింటికి భిక్షాటన



శంకరపట్నం జూలై 16 ప్రజాపాలన రిపోర్టర్:గ్రామపంచాయతీ సిబ్బంది కార్మికుల రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మెలో భాగంగా ఆదివారం శంకరపట్నం మండల కేంద్రంలో జిపి కార్మికులు భిక్షాటన చేస్తూ నిరసనను వ్యక్తం చేశారు. వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తున్న సమ్మెలో 11రోజులుగా పాల్గొనడంతో రానున్న రోజుల్లో మాకు ఈ బిక్షాటనే దిక్కు అని, ప్రభుత్వం తమ న్యాయపరమైన డిమాండ్లను సత్వరమే పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలో కార్మికులు ఇంటింటికి భిక్షాటన నిర్వహించారు.

## పొలం కౌలు విషయంలో దాడులకు పాల్పడ్డ ఇరు వర్గాలపై కేసు నమోదు:ఎస్సై బోల్లెద్దు సాయికుమార్

బోనకల్, జూలై 16 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని రావినూతల గ్రామంలో ఆదివారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో వ్యవసాయ పొలంలో వట్టికుంట అప్పారావు, వట్టికుంట జగన్మోహన్రావు, వట్టికుంట కార్తీక్ అనే ముగ్గురు వ్యక్తులు పొలం కౌలు విషయంలో పరస్పర తగాదాలు పెట్టుకొని రాళ్లతో కర్రలతో దాడులకు పాల్పడ్డారు. అట్టి విషయంలో ఇరువర్గాలు బోనకల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఇరు వర్గాలపై విచారణ జరిపి వారిపై కేసు నమోదు చేయడం జరిగింది. వారిపై పూర్తి విచారణ చేసి ఎఫ్ఐఆర్ చేయడం జరుగుతుందని, విచారణ చేసిన అనంతరం ఇరువర్గాలను కోర్టుకు హాజరు పరచనున్నట్లు బోనకల్ ఎస్సై బోల్లెద్దు సాయికుమార్ తెలిపారు.

# టమాటా బాటలో కందిపప్పు

హైదరాబాద్, జూలై 16 :ఒక చిన్న టమాటా యావత్ దేశాన్నీ కుదిపేస్తోంది, చుక్కల్లో చేరిన రేటుతో ఠారెత్తిస్తోంది. ఇప్పుడు, ధరల కత్రతో జనం నెత్తిన దరువేయడానికి కందిపప్పు రెడీగా ఉంది. దేశంలో అన్ని రకాల పప్పుల రేట్లు క్రమంగా పెరుగుతున్నాయి, ఈ సంవత్సరంలో 10%పైగా పెరిగాయి. దేశంలోని కొన్ని ప్రాంతాల్లో సరఫరా లేకపోవడం, తక్కువ ఉత్పత్తి, రుతుపవనాల ఆలస్యం కారణంగా టొమాటో రేటు కిలోకు రూ. 150 వరకు పలుకుతోంది.ఈ ఏడాది మే నెలలో 4.31 శాతంగా ఉన్న అఖిఎ ఇన్ఫ్లేషన్ రేట్ జూన్ నెలలో 4.81 శాతానికి ఎగబాకింది. కందిపప్పు సహా ఇతర పప్పు దినుసుల రేట్లు భారీగా పెరగడమే జూన్ నెలలో ద్రవ్యోల్బణం పెరగడానికి ప్రధాన కారణం. ఈ ఏడాది మే నెలలో 6.56 శాతంగా ఉన్న పప్పుధాన్యాల ద్రవ్యోల్బణం, జూన్లో భారీగా పెరిగి 10.53 శాతానికి చేరింది. ఆకుకూరలు ఒ కూరగాయల ద్రవ్యోల్బణం ఈ ఏడాది మే నెలలో –8.18 శాతంగా ఉంటే, జూన్లో –0.93 శాతానికి చేరింది. ఈ ఇండెక్స్లో.. టమోటాలు సహా కూరగాయల రేట్లను దాటి పప్పులు పెరిగాయి. కాబట్టి, పప్పులను "మోస్ట్ ఎక్స్పెన్సివ్ ఫుడ్ ఐటెమ్"గా లెక్కించొచ్చు. ఇప్పటికే పెరిగిన, పెరుగుతూనే ఉన్న కూరగాయల ధరలు హౌస్హోల్డ్ బడ్జెట్లను దెబ్బ తీశాయి. వాటికి ఇప్పుడు పప్పులు తోడవుతున్నాయి.వర్షాకాలం వచ్చేసరికి కూరగాయల ధరలు ఎక్కువగా ఉండడం సాధారణంగా జరిగే విషయమే. అయితే, ఈ ఏడాది పల్సెస్ రేట్లు దాదాపు 10% పెరిగాయి. రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ లెక్క ప్రకారం, గత ఐదు నెలల్లో పప్పుల ద్రవ్యోల్బణం దాదాపు రెట్టింపు అయింది.కూరగాయలు, పప్పులే కాదు... బియ్యం, గోధుమల రేట్లు కూడా కొండ మెట్లెక్కుతున్నాయి. ఇటీవలి నెలల్లో బియ్యం ధర 10%, గోధుమల రేటు 12% పెరిగాయి. ఇవన్నీ కలిసి భారతీయ భోజనాన్ని ఖరీదైన ఆహారంగా మార్చాయి. మన దేశంలో, బ్యాలెన్స్డ్ డైట్లో పప్పులు ఒక భాగం. ప్రాంతాలతో సంబంధం లేకుండా, భారతీయులందరికీ తక్కువ ఖర్చుతో ప్రోటీన్స్ అందిస్తాయివి. వివిధ ప్రభుత్వాల మధ్యాహ్న భోజనం పథకాలు, ఇతర ఆహార కార్యక్రమాల్లో పప్పు కనిపించకుండా ఉండదు. అలాంటి పప్పు ఇప్పుడు జనాన్ని తిప్పలు పెడుతోంది.కూరగాయల ద్రవ్యోల్బణం తాత్కాలికం. వాతావరణం కుదుటపడితే కాయగూరల రేట్లు తగ్గుతాయి. కానీ పల్సెస్ ఇన్ఫ్లేషన్ శాశ్వతంగా మారే సిగ్నల్స్ కనిపిస్తున్నాయి. ఫుడ్ ఇన్ఫ్లేషన్ బాస్కెట్లో పప్పుల వాటా 6%. వీటి రేట్లు పెరుగుతున్నాయంటే, జనం జేబులకు ఉన్న చిల్లు పెరిగి పెద్దదవుతోందని అర్థం.జూన్ ఇన్ఫ్లేషన్ రేట్లో... మసాలా దినుసుల ద్రవ్యోల్బణం మే నెలలోని 17.90 శాతం నుంచి జూన్లో 19.19 శాతానికి పెరిగింది. మే నెలలో 8.91 శాతంగా ఉన్న పాలు ఒ అనుబంధ ఉత్పత్తుల ధరలు 8.56 శాతానికి చేరాయి. ఆహార ధాన్యాలు ఒ సంబంధిత ఉత్పత్తుల ద్రవ్యోల్బణం మే నెలలో 12.65 శాతంగా ఉంటే, జూన్లో 12.71 శాతంగా నమోదైంది.

